## “పరిశుద్ధుడు”

దేవుడు Qadosh[1] “పరిశుద్ధుడు” అని పిలువబడ్డాడు.“ వేరైయుండు, ప్రత్యేకముగా ఉండు, పరిశుద్ధుడైయుండు” అనే అర్థమిచ్చే మూల పదంనుండి వచ్చింది. ఆయన ఏ విధమైన దుష్టత్వంతో పొత్తు కలిగియుండలేదు. “నీవు దుష్టత్వమును చూచి ఆనందించు దేవుడవు కావు; చెడుతనమునకు నీయొద్ద చోటులేదు” (కీర్తన. 5:4). “నీ కనుదృష్టి దుష్టత్వము చూడలేనంత నిష్కళంకమైనది గదా ...” (హబక్కూకు 1:13). దీనికి భిన్నంగా, అన్యజనుల దేవతలు, దుష్టత్వంతో కూడినవైయున్నాయి. గంభీరమైన యెహోవా దేవుని పవిత్రత నిజ దేవునికి సంబంధించినదై ప్రత్యేకంగా ఉంటుంది. యెహోవా యొక్క ఈ గుణలక్షణమే సెరాపులచే నిత్యము (“సైన్యములకధిపతియగు యెహోవా, పరిశుద్ధుడు, పరిశుద్ధుడు, పరిశుద్ధుడు”; యెషయా 6:3) మానక స్తుతింపబడుతుంది. అలాగే ఆ నాలుగు జీవులు “... సర్వాధికారియు దేవుడునగు **ప్రభువు** పరిశుద్ధుడు, పరిశుద్ధుడు, పరిశుద్ధుడు” అని కొనియాడుతున్నాయి (ప్రకటన 4:8). ఆయన పరిశుద్ధుడై యున్నందున దేవుడు అటు యూదులకును (లేవీ. 11:44, 45), యిటు క్రైస్తవులకును (1 పేతురు 1:16) పరిశుద్ధులుగా ఉండాలని సెలవిచ్చాడు.

సూచనలు

[1]దేవుడు మరియు ప్రభువు అనే మాటలవలె Qadosh అనే పదం సామెతలు 9:10; 30:3లో బహువచనంలో ఉంది. మరియు హోషేయ 12:2, 13లో కూడా. కాని “పరిశుద్ధులనేవారు” అని ఎవరూ తర్జుమా చేయలేదు. బహువచనం యొక్క గౌరవం సూచింపబడినట్టుంది (అంటే, గౌరవము లేక ఘనత బహువచన రూపంలో) వ్యక్తపరచబడుతుంది.

ఓవెన్ డి. ఆల్బ్రిచ్

హ్యూగో మెక్కార్డ్

# పరిచయం

బైబిలు యొక్క సందేశం ప్రముఖమైన నిబంధనల చుట్టు నిర్మింపబడినందున, నిబంధనలలోని భావనను గ్రహించకుండ ఒకడు బైబిలును అర్థం చేసికోలేడు. క్రీస్తునందు మనం పొందే దీవెనలు ఒక ప్రాచీన నిబంధన యొక్క నెరవేర్పుగాను, క్రీస్తునందు దేవుడు మనతో చేసిన చివరి నిబంధన ఫలితంగాను ప్రసాదింపబడుతున్నాయి.

నిబంధన అంటే బద్ధునిగా చేయు వాగ్దానం లేక ఒప్పందమైయుంది. "నిబంధన" అని తర్జుమా చేయబడిన హెబ్రీ పదం (*berith*), "కలిసి భోజనం చేయు" అని అర్థమిచ్చునట్టి *barah* అనే హెబ్రీ పదంనుండి వచ్చింది. "బంధకాలు" (*beritu*) మరియు "మధ్య" అని అర్థమిచ్చే *biret* అనే పదాలతో కూడా అది సంబంధం కలిగి ఉంది.

దేవుడు నోవహు, అబ్రాహాము, దావీదు మరియు యింకా యితర వ్యక్తులతోను, జనములతోను, దేశములతోను నిబంధనలను చేశాడు. బాగుగా ఎరుకైయున్న నిబంధనలలో దేవుడు ఇశ్రాయేలీయులతో చేసిన పాత నిబంధన, ఆయన క్రైస్తవులతో – చేసిన క్రొత్త నిబంధన అనేవి ఉన్నాయి. ఈ నిబంధనలలో కొన్ని, దేవుడు ఎవరితోనైతే చేశాడో వారికి నేరుగా మేలు చేశాయి. మరికొన్నైతే, తమ పితరులతో చేసిన నిబంధనల మూలంగా తరువాత తరాలవారు ఆశీర్వదించబడేలా ముందుకు చూచాయి.

దేవుడు నరులతో చేసిన నిబంధనలు మాత్రమే గాక, నరులు ఒకరితో నొకరు కూడా నిబంధనలు చేసికొన్నారు. పాత నిబంధనలోని ఒప్పందాలు గుణ విశేషణాలలో పలు విధాలుగా ఉన్నా, వాటిలో ఎక్కువ భాగం చట్ట బద్ధంగా ఉభయ పక్షాలను బాధ్యతలతో బంధించేవై ఉన్నాయి.

కొన్ని నిబంధనలలోని షరత్తులు ఒకనివలన లేక సమాన స్థాయిలో నిలిచిన యిరు పక్షాలవలన నియమింపబడ్డాయి. అయితే అవి యిష్టపూర్వకంగా ఉభయ పక్షాలవలన స్వీకరించబడ్డాయి. ఇంకోరకమైన నిబంధనలో – మొదటి పక్షంచే కొన్ని ఆశీర్వాదములు యివ్వబడడానికి వాగ్దానం చేయబడుతుంది. మొదటి పక్షం ఆ ఆశీర్వాదములు పొందడంలో రెండో పక్షం మీద ఏ అవసరతలు విధించదు.

ఇరు పక్షాలు సమానమైనవి కానప్పుడు, అధికమైన పక్షం అధమ పక్షం మీద నిబంధనకు సంబంధించిన షరత్తులను విధింపవచ్చు. అలాటి నిబంధనలలో, అధమ పక్షంవారు లోబడవలసిందిగా కోరబడతారు. అలాటప్పుడు, నిబంధనను అనుసరించితే ఆశీర్వాదములు, నిబంధనను మీరితే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవలసిందిగా అందులో చేర్చబడతాయి.

నిబంధనలోని షరత్తులను అంగీకరించినప్పుడు, పలు విధాలుగా అవి చట్ట సంబంధమైన బద్ధులనుగా చేస్తాయి. ఒప్పందం – ప్రమాణాలను ఒకరితో నొకరు చేసికొనడం ద్వారా గాని, కలిసి భోజనం చేయుటవలన గాని, లేక నిబంధనకు సంబంధించి ఏదో ఒక గురుతు యివ్వడంవలన గాని అది ముద్రింపబడుతుంది. నిబంధనచే బంధింపబడినవాడు రాళ్లను కుప్పగా వేయించవచ్చు, జ్ఞాపకార్థపు బహుమానం, వ్యక్తిగతమైన వస్తువునే యివ్వవచ్చు. కొన్ని సందర్భాల్లో, నిబంధనలో ప్రవేశించేవారు, ముక్కలుగా చేయబడ్డ జంతువుల మధ్యనుంచి వెళ్లే కార్యకలాపాల్లో పాల్గొనవచ్చు.

నిబంధనలకు బద్ధులనుగా చేయడంలో ఉపయోగించే కార్యాలతో సంకేతార్థాలు చేర్చబడ్డాయి. ఉదాహరణకు, నిబంధనలో కొనసాగింపబడే లేక స్థిరంగా ఉండే స్వభావానికి ఉప్పును గురుతుగా ఉపయోగించవచ్చు. ఉప్పు ఎలా వస్తువును చెడకుండ భద్రం చేస్తుందో, అలాగే నిబంధన నిలిచియుండవలసి ఉంది. జంతువులను ముక్కలుగా చేసి, వాటిని విభజించి, వాటిగుండా వెళ్లడమంటే, నిబంధననుండి తొలగి పోయేవారు అలా ఖండించ బడతారనేదానికి గురుతైయుంటుంది. కలిసి భోజనం చేయడమనేది సహోదరత్వపు నమ్మకానికి గురుతై ఉండి నిబంధనను బంధించునదై యుంటుంది. నిబంధనకు గురుతుగా బహుమానం యివ్వడంలో లేదా రాళ్లను కుప్పగా వేయడంలో, అది నిబంధనను గుర్తు చేసేదిగా ఉంటుంది. రక్తం చిందించడమనేది నిబంధన యొక్క అతి ప్రాముఖ్యతను సూచించుటయై ఉంటుంది. ఎందుకంటే, నిబంధనను బంధించడానికి చెల్లింపబడిన వెల రక్తమైయుంది.

మనం బైబిలు చదివేటప్పుడు, సమానమైన వ్యక్తుల మధ్య జరిగిన నిబంధనలు ఎదురౌతాయి, ఒక వ్యక్తికి ఒక సమూహానికి లేక జనాంగంతో చేసిన నిబంధనలు ఎదురౌతాయి; మరియు రెండు సమూహాల మధ్య జరిగిన నిబంధనలు కూడా ఎదురౌతాయి. మనుష్యులు తమ హృదయాల్లోనే చేసికొన్న నిబంధనలను, దేవునితో చేసికొన్న నిబంధనలను సహితం చూడబోతాం. ఏదియేలాగున్నా, దేవుడు ప్రజలతో చేసిన నిబంధనలు బైబిల్లో ప్రధానమైనవిగా ఉంటాయి. వ్యక్తులతోను, ఏర్పరచుకొన్న జనాంగంతోను, చివరిగా మానవాళి అందరితోను దేవుడు చేసిన ప్రత్యేకమైన నిబంధనలను గూర్చిన పఠనంలో ప్రవేశిద్దాం.